మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 168 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad




## నాగ్‌పూర్‌లో విషాద ఘటన

### ప్రాణాలు తీసిన రీల్స్ సరదా



నాగ్‌పుర్,ఆగస్ట్17 (ప్రజా మంటలు): రీల్స్ సరదాతోనే లేదా ఫేమస్ అయ్యేందుకు ఈ మధ్య కొందరు ప్రమాదకర రీతిలో స్టంట్‌లు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎన్ని సంఘటనలు జరిగినా యువతలో ఈ వైరల్ పిచ్చి మాత్రం వదలట్లేదు. తాజాగా మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లోనూ ఇలాంటి విషాదకర ఘటనే చోటుచేసుకుంది. సెలవు రోజున స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ఓ యువకుడు.. ప్రమాదకర స్టంట్ చేసి మృత్యువును కోరితెచ్చుకున్నాడు. పొంగిపొర్లుతున్న డ్యామ్ గోడపైకి ఎక్కి ప్రమాదవశాత్తూ నీటిలో కొట్టుకుపోయాడు. నాగ్‌పుర్ లోకి కాలామ్న ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల ఆకాశ్ చకోలే.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్నేహితులతో కలిసి



# ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సిఎం సమీక్ష

### కొత్త హైకోర్టు నుంచి మెట్రో మార్గాల అన్వేషణ

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ రూట్ మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ప్రణాళికలు చేయాలన్నారు. రోడ్, మెట్రో మార్గాలకు భూసేకరణ ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో


మిగతా 2లో..


### ఫ్యూచర్ సిటీకి అనుగుణంగా సౌకర్యాలు

#### ముచ్చెర్లకు మెట్రోను విస్తరించే ఆలోచన

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయనున్న ముచ్చర్ల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై సాధ్యాసాధ్యాలు ఎలా ఉంటాయో అన్న అధ్యయనం అప్పుడే ప్రారంభించింది. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి రేవంత్ సర్కారు పరిచయం చేసింది. ఫ్యూచర్ సిటీగా చెబుతున్న ముచ్చర్ల ప్రాంతానికి అన్ని సౌకర్యాలు కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు



# కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

### విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు

### కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి.. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.


మిగతా 2లో..


## పొలిట్రిక్స్

ఆ మాఫీ, ఈ మాఫీ
ఎన్ని మాఫీలెట్టినా ,
దేశంలో పేదరికం
తగ్గుముఖం పట్టునా?

హామీ తుమీ తేలేదాకా
తలకాయలు పండినా,
ఫలితమెచట ఉన్నదోయ్
'పత్తిత్తు'లే అందరైనా...!

- న్యాలకంటి నారాయణ
9346200066

# రాహుల్ ప్రధాని కావడం తథ్యం

### ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా తీసుకెళ్లాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు

సూర్యాపేట,ఆగస్ట్17(ప్రజా మంటలు): 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోదీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.



అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.




## అమెరికాలోరోడ్డు ప్రమాదం

### తెలుగు విద్యార్థి మృతి

హైదరాబాద్, (ప్రజా మంటలు): మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన ఓ విద్యార్థి అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం చనిపోయాడు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు భారత ఎంబసీ అధికారులను తల్లిదండ్రులు కోరుతున్నారు. మౌలాలీలోని కెపిహెచ్‌బి కాలనీలో కొత్తూరు సత్యనారాయణ నివసిస్తున్నారు. సత్యనారాయణ తన కుమారుడు రంజిత్‌ను ఉన్నత చదువుల కోసం అమెరికాకు పంపాడు.


మిగతా 2లో..


## ప్రజా నాడి




## వైద్యులు వెంటనే సమ్మె విరమించాలి

### వైద్యుల భద్రతకు కమిటీ వేస్తామన్న కేంద్రం




న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్త నిరసన చేపడుతున్న వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది.జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా భారత వైద్య సంఘం (ఐఎంఏ) సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఆస్పత్రులలో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో కమిటీ ఏర్పాటు చేస్తామని వైద్యులకు కేంద్రం హామీ ఇచ్చింది. వైద్యవృత్తిలో ఉన్నవారి భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరింది.

## 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తి అవుతుందా?

### రుణమాఫీకి ఎగనామం పెట్టి ఎదురుదాడి చేస్తారా

### సిఎం రేవంత్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ విమర్శలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. 'పాక్షికంగా చేసిన.. తప్పైంది అని క్షమాపణ చెప్పు. నోరు బిగ్గరగా చేసినంత మాత్రాన నిన్ను బీఆర్ఎస్ వదిలి పెట్టదు. కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారు. బ్జడెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారు. సీఎం నీది నోరా? మోరా? రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. ఇంకా సిగ్గులేకుండా రుణ మాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నరని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రుణమాఫీ

# సబ్ స్టేషన్ లో రైతుల ధర్నా దిగి వచ్చిన కరెంటు సార్లు





ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 17 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలో సబ్ స్టేషన్ లో నుండి కరెంట్ ఎర్దండి కోమటి కొండాపూర్ వర్ష కొండ గ్రామాలకు సంబంధించిన మూడు పీడర్లు పనిచేసేవి గత మూడు సంవత్సరాల క్రితం ఎర్దండి గ్రామానికి సబ్ స్టేషన్ రావడంతో ఎర్దండికి వెళ్లి కరెంటుని కోమటి కొండాపూర్ గ్రామానికి ఇవ్వడం జరిగిందని, కోమటి కొండాపూర్ గ్రామానికి గత కొన్ని రోజుల నుండి రెండు ఫ్రీడర్లు పనిచేస్తున్నాయని, ఒకటి గ్రామానికి ఒకటి రైతుల కొరకు కరెంటు ఇవ్వడం జరిగిందని రైతుల తెలిపారు, కోమటి కొండాపూర్ చిన్న గ్రామానికి 500 మోటార్స్ లకు రెండు పీడలు ఇవ్వడం, వర్షకొండ పెద్ద గ్రామము 1500 మోటర్లు కు మరియు గ్రామానికి ఒక్క పీడర్ మీద కరెంటు ఇవ్వడంతో వ్యవసాయానికి కరెంటు కోతలు ఏర్పడడం వల్ల పంట పొలాలు ఎండిపోవడం, లో వోల్టేజ్ వల్ల మోటర్లు కాలిపోవడం పోవడం జరిగిందని రైతులు తెలిపారు, ఓపిక నశించి సబ్ స్టేషన్ ను శుక్రవారం రోజున 16 తేదీన ముట్టడించడంతో హుటా హుటిన సబ్ స్టేషన్కు వచ్చిన కరెంట్ అధికారులు రాత్రి 8:00 గంటల వరకు రైతులతో మాట్లాడి ఇలాంటి పొరపాటు మళ్ళీ జరగకుండా చూస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న విజిలెన్స్ పోలీస్ అధికారి శనివారం రోజున ఉదయాన్నే వచ్చి ఎంక్వైరీ చేసి వెళ్లారు. రైతులకు కానీ గ్రామానికి కానీ ఎలాంటి కరెంట్ కోత లేకుండా చూస్తామని అధికారులు తెలిపారు.

# కోల్ కత్తా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

**మౌమిత ఆత్మకు శాంతి చేకూరాలని క్రొవ్వొతులతో నివాళి**



గొల్లపల్లి ఆగస్ట్ 17 (ప్రజామంటలు): కోల్ కత్తా నగరంలోని ఆర్ జి కర్ హాస్పిటల్ లో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చేసి అత్యంత పాశవికంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో శనివారం రోజున గొల్లపల్లి హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోల్ కత్తా ఘటనలో మృతి చెందిన వైద్యురాలు మౌమిత ఆత్మకి శాంతి చేకూరాలని క్రొవ్వొతులతొ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలు కాపాడే దేవుళ్ళు వైద్యులు, అలాంటి ఒక వైద్యురాలి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించి వైద్యులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిదంగా భవిష్యత్తులో ఇలాంటి తప్పు చేయాలంటేనే వణుకు పుట్టేలా నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లొ చౌటపెల్లి తిరుపతి, అంకం భూమయ్య, కుంబార్కర్ అరుణ్, అంకం సతీష్, జంగిలి సత్యం, మద్దెల గోవర్ధన్, ఆవుల వెంకటెష్, ఆడెపు నరేష్, పాత సతీష్, గాజెంగి హన్మండ్లు, గందం శ్రీదర్, చౌటపెల్లి రఘునందం, సంగెం భరత్, జంగిలి ఎల్లయ్య, ఎనగందుల రమెష్, రజినికాంత్, ఐతరవేని మదు, రంజిత్, ఆవుల రాజశేఖర్, గుండెటి మనొహర్, ఎనగందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చల్ గల్ ఫీడర్ లైన్ మరమ్మతుల వల్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జగిత్యాల రూరల్ ఆగస్ట్ 17 (ప్రజామంటలు): నేడు ఆదివారం ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు 33 కేవీ చల్గల్ ఫీడర్ లైనులో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుంది కావున లింగంపేట్, అంతర్గామ, ఒడ్డేరకాలనీ, అంబారిపేట , హస్నాబాద్, చర్లపల్లి, చెల్గల్, మొరపల్లీ, తాటిపల్లి గ్రామాల అన్ని రంగాల విద్యుత్తు వినియోగదారులు మరియు ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు సహకరించగలరని దొంతి శ్రీధర్, ఏ.ఇ ఆపరేషన్ చల్ గల్ ఒక ప్రకటనలో కోరారు.

# మహిళా వైద్య విద్యార్థిని పై అత్యాచారం,

- హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే జ్యూడిషియల్ ఎంక్వైరీ నిర్వహించాలి
- డాక్టర్ల సమ్మెకు ఎవల్యూషన్ అఫ్ జనగామ మద్దతు

**ఎవల్యూషన్ అఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్**



జనగామ అగస్ట్ 17 (ప్రజామంటలు): ఆగష్టు 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్జికార్ మెడికల్ కాలేజి, హాస్పిటల్లో మహిళా వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిపి దారుణంగా హత్య చేసిన ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే జ్యూడిషియల్ ఎంక్వాయిరీ నిర్వహించి బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్రం సహా దేశ వ్యాప్తంగా సాగుతున్న డాక్టర్లు చేపట్టిన సమ్మెకు ఎవల్యూషన్ అఫ్ జనగామ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఎవల్యూషన్ అఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. శనివారం జనగామ పట్టణంలోని స్థానిక ఎవల్యూషన్ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిట్ల గణేష్ మాట్లాడుతూ మహిళా వైద్యురాలిపై దారుణంగా సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు. ఆమెపై జరిగిన దారుణమైన దాడికి సంబంధించిన విషయాలు పోస్టుమార్టంలో బయటపడ్డాయని కానీ పోస్టుమార్టం నివేదిక ఈదాడి ఒకరివల్ల జరిగిన విషయం కాదని తెలియచేస్తున్నప్పటికీ కోల్‌కత్తా ప్రభుత్వం ఒక వ్యక్తిని మాత్రమే బాధ్యుడిని చేయడం అనుమానానికి తావిస్తుందని అన్నారు. వాస్తవ విషయాలను బయటకు రాకుండా చేస్తున్నారని విమర్శించారు. వెంటనే అన్ని వాస్తవాలను వెలికి తీసి దోషులందరినీ కఠినంగా శిక్షించాలన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ చేపట్టాలని, తద్వారా దోషులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో డాక్టర్లకు ప్రత్యేకంగా మహిళా డాక్టర్లకు, ఇతర మహిళా సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కోల్ కతాలో ఇటీవల జరిగిన పీజీ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆద్వర్యంలో నిరసిస్తూ ర్యాలీ




కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు): కోల్ కతాలో ఇటీవల జరిగిన పీజీ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన, డాక్టరుని పైశాచికంగా హత్య చేసినందుకు నిరసనగా కోరుట్ల నియోజక వర్గ జనసేన పార్టీ ఆద్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి గోదాం వద్ద గల నంది చౌరస్తా వరకు జూనియర్ కళాశాల విద్యార్థినులతో ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేనా పార్టీ కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొడ్నాల రామారావు మరియు సాయికృష్ణ మాట్లాడుతూ.... ఇటువంటి చర్యలు జరగడం చాల సిగ్గుచేటు అని మహిళలకు రక్షణ ఇంక కరువు అయిందని, ఆందోళన వ్యక్తం చేశారు. జన సేనాని పవన్ కళ్యాణ్ ఆంధ్రలో ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజుల్లోనే మహిళల రక్షణ మరియు పలు మిస్సింగ్ కేసులు అతి తక్కువ సమయంలో పకడ్బందీగా పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. ఇకనైనా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అన్ని ప్రభుత్వాలు ఇటువంటి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, ఈ దుశ్చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తదనంతరం కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అభినవ్, అనిల్, విజయ్, రంజిత్, రాకేష్, అశోక్, సురేష్, విజయ్, శశి, గణేష్, బాలే ప్రసాద్, వినోద్, రాజేందర్ మరియు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగంలో కూడా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ఏఈఈ ఉద్యోగం సాధించిన మణిరాజ్ కు ఘన సన్మానం**



కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు): ఉద్యోగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, పేద ప్రజలకు సేవలు అందించాలని ఆల్ ఇండియా సంఘ నాయకులు కోరారు. గత కొన్ని రోజుల క్రితం రాష్ట్రంలో వెలుబడిన అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాల నియామకంలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని చంటి మణిరాజ్ ఉద్యోగం సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ సన్మాన కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఉద్యోగాలు సాధించినా యువకులను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి, సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత విద్యపై దృష్టి చారించాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని కోరారు. ఏ రంగంలో రాణించాలన్న ప్రతి వ్యక్తికి విద్య ఎంతో అవసరమని తెలిపారు. యువత అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు. తమ ప్రాంతం నుండి ఏఈఈ ఈ ఉద్యోగాలు పొందడం తమకెంతో గర్వకారణమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన చూపిన మార్గంలో పేదలకు న్యాయం జరిగేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్ ,కంభ ఆనంద్, మ్యాకల మహేష్, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, సామల గంగ నరసయ్య, మగ్గిడి వెంకటి, సామల దశరథం, సామల రాజ నర్సయ్య, ఎడ్ల ప్రభాకర్, చంటి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ ఫీవర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**వావిలాల పీ.హెచ్.సి. డాక్టర్. విజయ్ కుమార్**




జమ్మికుంట ఆగస్ట్ 17 (ప్రజామంటలు): జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపక్కపల్లి మరియు శాయంపేట గ్రామాలలో ఈరోజున డాక్టర్ విజయకుమార్ మరియు డాక్టర్ కార్తీక్ గార్ల ఆధ్వర్యంలో ఈరోజు వైద్య శిబిరములు నిర్వహించడం జరిగినది. పాపక్కపల్లి గ్రామములో 53 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులుపంపిణీ చేయడం జరిగినది.ముగ్గురి జ్వరపిడీతులను గుర్తించి,వారి రక్త పూతల నమూనాలను ల్యాబ్ కి పంపించినైనది.అదేవిధంగా శాయంపేట గ్రామములో డాక్టర్ కార్తీక్ 85 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఆరు మంది జ్వర పిడీతులను గుర్తించి ,వారి రక్త పూతల నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగింది. ఈరెండు గ్రామాలలో గ్రామస్తులకి వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత మరియు దోమలు కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది.వేడి వేడి ఆహార పదార్థాలను బుజించాలని, కాచి చల్లార్చిన వాడబోసిన మంచి నీటిని త్రాగాలని గ్రామస్తులకి సూచించనైనది. ఈ వైద్య శిబిరములలో డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, కుసుమకుమారి మరియు ఎ.ఎన్.ఎం. రమ, తిరుమల మరియు ఆశకార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఎన్నికల్లో ఓడిన వ్యక్తికి పిఆర్ టియు తెలంగాణ తో సంబంధం లేదు

**పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావులకార్ వెంకటేష్**

ఎల్కతుర్తి ఆగస్ట్ 17 (ప్రజామంటలు): గత సంవత్సరం డిసెంబర్లో ప్రజాస్వామ్య యుతంగా రాష్ట్ర ప్రధాన బాధ్యుల కోసం జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి పర్వతీ సత్యనారాయణ కు పిఆర్టియు తెలంగాణతో ఎలాంటి సంబంధం లేదు. అతడు సంఘంలో జరిగిన ఎలక్షన్లలో ఓటమి చెంది కూడా తానే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చెప్పుకుంటూ ఉపాధ్యాయ లోకాన్ని సంఘాలను గందరగోళానికి గురి చేస్తున్నాడు. ఓడిపోయిన తర్వాత నుండి తానే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అని చెప్పుకుంటూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నందున పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర నాయకత్వం సత్యనారాయణ ను ఎనిమిది = నెలల క్రితమే సంఘం నుండి సస్పెండ్ చేశారు. అయినప్పటికీ కూడా అతనిలో మార్పు రాకుండా నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం శోచనీయం. రావుల కార్ వెంకటేష్ అనే నేను తెలంగాణ రాష్ట్రం రాకముందు నుండే పీఆర్టీయూ తెలంగాణలో పనిచేస్తూ వివిధ హోదాల్లో సంఘ నియమావలికి కట్టుబడి ఉంటున్నాను.. సత్యనారాయణ అనే వ్యక్తి వివిధ సంఘాలు మారుకుంటూ ఏ సంఘంలో సరిగ్గా ఇమడలేక.. నా తర్వాత చాలా కాలానికి సంఘంలో జాయిన్ అయ్యి సంఘం ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి నన్ను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించడం సిగ్గుచేటు... తన ప్రవర్తనకు విసిగివేసారి తనను సంఘ నాయకుడిగా ఎవరు అంగీకరించ లేకపోవడం వలన సంఘ నాయకులను మానసికంగా ఇబ్బందులను గురిచేస్తూ. వివిధ జిల్లాలలో పిఆర్టియు తెలంగాణ పేరు చెప్పుకుంటూ గందరగోళానికి గురి చేస్తున్నాడు.. వివిధ జిల్లాలలో తనకు సంబంధించిన వ్యక్తులను నాయకులుగా చలామణి చేసే ప్రయత్నంలో పి ఆర్ టి యు తెలంగాణ పేరును వాడుకుంటూ అయోమయానికి గురి చేస్తున్న పార్వతి సత్యనారాయణ ను ఉపాధ్యాయులు మరియు వివిధ సంఘాల నాయకులు ఎవరు కూడా నమ్మడం లేదు... గత ఎనిమిది నెలల క్రితమే సస్పెండ్ అయిన వ్యక్తి నన్ను సస్పెండ్ చేయడం అతని ప్రవర్తన తీరును ఎలా ఉందో తెలియజేస్తుంది... ఇప్పటికైనా పర్వతీ సత్యనారాయణ అనే గెజిటెడ్ హెడ్మాస్టర్ గారు చక్కగా పాఠశాల విధులు నిర్వర్తిస్తూ భావి భారత పౌరులను తయారు చేసే పనిలో నిమగ్నం కావాలి .. అంతేగాని సంఘాలను విచ్చిన్నం చేస్తూ సుదీర్ఘకాలం సంఘ నాయకులుగా ఉపాధ్యాయ సేవలో నిమగ్నమైన వారిని మానసికంగా ఇబ్బందులు గురిచేయడం మానుకోవాలి.. తన స్థాయికి తగ్గట్టు మసలుకోవాలనీ పి ఆర్ టి యు తెలంగాణ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముదిరేసి చెన్నయ్య,ప్రధాన కార్యదర్శి ఎండీ. అబ్దుల్లా లు కొనసాగుతున్నారని ఇక నుండి పి ఆర్ టి యు తెలంగాణ సంఘం తో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురుచేస్తే సహించేదిలేదని రాష్ట్ర ఉపాధ్యక్షులు రావులకార్ వెంకటేష్ అన్నారు.



# అఖిల భారత పర్యటనతో బుద్ధుడికి జ్ఞానోదయం అయినట్టు జ్ఞానోదయమైంది



**- సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు**

**- దూళిపాళ అరుణ, రచయిత్రి**
**8712342323**

(నిన్నటి సంచిక తరువాయి)

**(ప్రసిద్ధ కథకులు, నవలాకారులు, సాహిత్య విమర్శకులు, సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు గారి 75వ జన్మదిన వజ్రోత్సవ సందర్భంగా బి.ఎస్.రాములుగారితో ప్రత్యేక ముఖాముఖి)**

**12. మీ "గతి తర్క తత్వ దర్శన భూమిక' రచన ప్రత్యేకత, విశిష్టత, దాని ప్రభావం గురించి తెల్పండి.**

జ : 1977 నుండి 1989 దాకా విప్లవోద్యమంలో పని చేశాను. అప్పుడు విరసంతో సహా మార్క్సిజమ్, లెనినిజం, మావో ఆలోచనా విధానాల గురించి చెప్పేవారు. ఆ ప్రభావంతో 1977-90 దాకా ఉద్యమంలో పని చేశాను. ప్రజల మధ్య పని చేస్తున్న క్రమంలో ప్రజల పట్ల నిర్బంధాలు పెరిగాయి. ఉద్యమం పెరుగుతున్నట్టు కనబడుతూ క్రమంగా కుదించుకు పోవడం జరిగింది. అఖిల భారత పర్యటనలో వరవరరావు, గద్దర్, సంజీవ్, దప్పు రమేశ్, డోలకిస్టు రాజుతో కలిసి 12 రాష్ట్రాలు పర్యటించాము. ఎందరో రచయితలు, కళాకారులు, సాహితీ వేత్తలు, ఉద్యమ కారులు, పౌరహక్కుల సంఘాల వాళ్ళు, జర్నలిస్టులు, పత్రికా సంపాదకులు, ప్రొఫెసర్లు ఎందరో కలిసారు. ప్రపంచ విప్లవోద్యమం గురించి, భారతీయ విప్లవోద్యమం గురించి వాటిలోని ఒడి దుడుకులను గురించి, ఎదురవుతున్న కష్ట నష్టాలు, సమస్యల గురించి చర్చించుకోవడం జరిగింది. ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయంలో నక్సలైట్ నాయకుడు కేరళ వేణు, నక్సలైట్ పత్రిక మాస్ లైన్ సంపాదకుల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఆ చర్చలో పాల్గొన్నాం. అర్థ భూస్వామ్య వ్యవస్థ, అర్థ వలస వ్యవస్థ అనే దృష్టితో చేసిన ఉద్యమాలన్నీ ఆగిపోయినాయి. అందువల్ల మేము పునరాలోచనలో పడ్డాము. నయా వలసవాదానికి వ్యతిరేకంగా అనగా నేటి ప్రపంచీకరణకు వ్యతిరేకంగా జాతుల ఉద్యమాలు నిర్వహించాలి అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో నక్సలైట్ ఉద్యమానికి ప్రతి చోట కుల సమస్య ఎదురైందని, ఉద్యమాలు స్తంభనకు గురయ్యాయని చెప్పారు. ఇంకొకవైపు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో రాజ్ నంద్ గామ్‌లో శంకర్ గుహ నియోగి ఒక విశిష్టమైన, సమగ్రమైన, సామాజిక ఉద్యమాన్ని నిర్మిస్తున్నారు. దాన్ని ప్రత్యక్షంగా చూసాము. ఉద్యమ నాయకత్వమే హాస్పిటల్స్ ను, స్కూళ్లను కమ్యూనిటీ హోళ్లను నిర్మింపచేసింది.

మద్యపాన నిషేధాన్ని అమలు జరిపింది. భిలాయి ఉక్కు గని కార్మికులను సంఘటిత పరిచింది. వారి జీత భత్యాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి కృషిచేసింది. మహిళల పట్ల వివక్షను నిర్మూలించడానికి మహిళా కమిటీలను వేసింది. ఇలా నిర్దిష్ట ప్రాంతంలో వర్గ సామాజిక విప్లవాన్ని, సమగ్ర సామాజిక వికాసాన్ని ఒక ఉద్యమంగా కొనసాగిస్తున్నారు. అది నన్ను బాగా ఆకర్షించింది. అలా అఖిల భారత పర్యటనతో బుద్ధుడికి జ్ఞానోదయం అయినట్టు జ్ఞానోదయమైంది. అప్పటినుండి సమస్త వర్గ కుల లింగ జాతి మత భాష వివక్షతలు, అసమానతలు దోపిడీ అణచివేతలకు వ్యతిరేకంగా సమగ్ర సామాజిక వికాసమే సమగ్ర సామాజిక విప్లవంగా కొనసాగించాలని అవగాహనకు వచ్చాను. ఈ అవగాహనతో మార్క్సిజమ్, లెనినిజం, మావో ఆలోచనా విధానంతో పాటు వాటి వ్యూహం ఎత్తుగడలు కార్యక్రమాలన్నింటిలో ఎన్నో లోటుపాట్లు ఉన్నాయని గమనించాను. వాటిని మార్క్స్, ఏంజిల్స్ లాగానే తత్వశాస్త్రంలో భాగంగా చర్చించడం అవసరమనిపించింది. దాంతో మార్క్సిస్టు తత్త్వ శాస్త్రాలను పున రధ్యయనం చేశాను. సిపిఐ, సిపిఎం విప్లవకారులంతా గతి తార్కిక ఆర్థిక వాదము, గతి తార్కిక భౌతిక వాదము, గతి తార్కిక చారిత్రక వాదము, ఇట్లా ఆర్థిక పరమైన, రాజకీయ పరమైన విషయాలతో పాటు ప్రపంచ పరిస్థితులను గురించి మాట్లాడుతారు. రష్యా, చైనాల్లో లాగా మనదేశ ప్రజలు ఒక వర్గానికి చెందినవారు కారు. ఇక్కడ కుల మత వ్యవస్థలున్నాయి. మరి మనుషులంతా సమానమేనని చెప్పడానికి ఈ ఉద్యమంలో ఏముంది? ఆర్థికం మారితే అన్నీ మారతాయని వాళ్ళ సిద్ధాంతం. మనదేశం ఆర్థికంగా, సాంఘికంగా ఒక్కటేనని చెప్పుకున్నా కులమనేది మూలసూత్రంగా ఉంటుంది. మనిషి హావభావాలు, వేషధారణ, భాష, ప్రవర్తన కూడా కుల సంస్కృతిని సూచిస్తాయి. ఇవన్నీ అణచివేతకు గురవుతున్నాయి. విప్లవం పేదలనుండే వస్తుంది కానీ నాయకత్వం దగ్గర వివక్ష ఏర్పడుతుంది. దీన్ని బట్టి సిద్ధాంత లోపం ఉన్నట్లే కదా! 70 , 80 ఏళ్లనుండి బిసిలు,ఎస్సీ, ఎస్టీలు జెండాలు మోసేవాళ్లుగా, లాఠీ దెబ్బలు తినేవాళ్లుగానే మిగిలి పోతున్నారు. ఇది అందరికీ తెలిసిన బహిరంగ విషయం. అందువల్ల తత్వశాస్త్రంలో వ్యూహం, ఎత్తుగడల్లో లోపం ఉందని గమనించాను. మార్క్స్ వద్ద ఆగిపోకుండా ప్లేటో, అరిస్టాటిల్, బుద్ధుడు, నాగార్జునుడు, కాంట్, హెగెల్ తత్వశాస్త్ర అధ్యయనం చేయడం జరిగింది. అలా గతి తర్కం యొక్క మౌలిక సూత్రాలను విస్తారంగా చర్చించడం జరిగింది. నేను చదివిన మేరకు ప్రపంచంలో ఈ కోణంలో చర్చించిన మొదటి పుస్తకం ఇదే. ఈ పుస్తకం వచ్చిన తరువాత అన్ని పార్టీలు, సాహిత్య ఉద్యమాలు తమను సవరించుకున్నాయి. మార్చుకున్నాయి.

**13. తెలంగాణ ఉద్యమంలో మీరు నిర్వహించిన పాత్ర చాలామందికి తెలియదు. అంతర్గతంగా మీరు నిర్వహించిన పాత్ర ఎటువంటిది?**

జ : మలి తెలంగాణోద్యమం 1995 నుండి ప్రారంభమైంది. 1996 నుండి తెలంగాణోద్యమంలో ముందుగా భాష, సంస్కృతులను తీసుకున్నాం. తర్వాత ఉద్యోగాలు, పదవులు, పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం మొదలైనవి తీసుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించాం. బిసి, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగడం లేదన్నది ప్రధానంగా తీసుకున్నాం. 1969లో తెలంగాణ ఉద్యమం రావడానికి కారణం మన ఉద్యోగాలు మనకు రావడం లేదని. అందుకే 'ఆంధ్రా గో బ్యాక్' అన్నారు. 40 ఏళ్ళలో 40,50 కార్పొరేషన్లు పెట్టి వాళ్లే ఉద్యోగాలు సంపాదించుకున్నారు. వాళ్ళను వెనక్కి పంపితే గానీ ఇక్కడ ఖాళీలు ఏర్పడవు. అందువల్ల వారిని శాంతియుత పద్ధతిలో ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడే ఖాళీల్లోకి బదిలీ చేయాలి. వీళ్ళు వెళ్లాలంటే సీనియారిటీ పోతుంది. వాళ్లకు పే ప్రొటెక్షన్, ప్రమోషన్ ప్రొటెక్షన్ ఇస్తూ ఆర్డర్ ఇస్తే ఇక్కడ పోస్టులు క్రియేట్ అవుతాయి.తద్వారా మనకు న్యాయం జరుగుతుంది. అని చెప్పడం జరిగింది. రచయితలుగా, కళాకారులుగా మేమంతా దాన్ని ప్రతిపాదించాం. చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించడం వల్ల ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఆధునిక విద్యను అందుబాటులోకి తేవడం, ఇక్కడ కాలేజీలను పెంచడం ఇవన్నీ ఎజెండా. నీళ్ళలో వాటా, ఉచిత కరెంటు నినాదాలు కూడా ముందుకు వచ్చాయి. దళిత బహుజన వర్గాల సంక్షేమాన్ని కాంక్షించే దిశగా ఉద్యమం సాగింది. అధిక శాతం ప్రజలు వీళ్ళే కాబట్టి విద్య, వైద్యం, ఉద్యోగం, ఆ తరువాత గృహవసతి. తాగునీటి సమస్య వ్యవసాయ భూమి ఉన్నవాళ్ల సమస్య. వాళ్ళు"నీళ్లు, నిధులు, నియామకాలు", అనే నినాదం, దుబాయి, బొంబాయి, సింగరేణికి కూలీలుగా వెళ్ళే వలసలు ఆగాలని " "దుబాయ్, బొంబాయ్, బొగ్గుబాయ్" అనే నినాదం ముందుకు వచ్చింది. 1996 నుండి 2001 వరకు రాష్ట్రసాధన కొరకు 42 సంఘాలు ఏర్పాటు అయ్యాయి. గద్దర్, పాశం యాదగిరి, గూడఅంజయ్య, గోరేటి వెంకన్న, అందెశ్రీ, మొదలైన వాళ్ళతో కలిసి ముందుకు సాగాము.

2001వ సంవత్సరంలో టిఆర్ ఎస్ ఆవిర్భావం జరిగింది. ఉద్యమం రాజకీయ ప్రయోజనం ప్రాతిపదికగా మారింది. అయినా మేము ఊరుకోకుండా బిసి, ఎస్సీ, ఎస్టీల కోసం గురుకుల పాఠశాలలు ప్రవేశపెట్టడం మొదలైన వాటి గురించి కృషి చేశాం. ప్రతీ నెల ఒక పుస్తకం తీసుకు రావాలనుకున్నాను. ప్రజల్లో చైతన్యం రావాలన్నది ప్రధానంగా పనిచేశాం. 1969 లాంటి ఉద్యమం మళ్ళీ జరగాలన్నదే మా ధ్యేయం. అదీ శాంతియుతంగానే. ఎప్పటికప్పుడు ఉద్యమ తీరులను సమీక్షించుకుంటూ, క్రియాశీలక మార్పులను చేసుకుంటూ ముందుకు నడిచాం. మన తెలంగాణ సాహిత్యం, ఉద్యమ సిద్ధాంతాలను తెల్పుతూ ఎన్నో పుస్తకాలను తీసుకొచ్చాం.

(మిగిలిన ఇంటర్వ్యూ రేపు కొనసాగుతుంది)

# విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

## అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి గొట్టిపాటి

అమరావతి,ఆగస్ట్17 (ప్రజా మంటలు): ప్రమాదాల నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ లైన్ల మరమ్మతులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి శనివారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంట్ షాక్‌తో చనిపోయిన వారి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రాణ నష్టాన్ని తగ్గించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధిక ప్రాణ నష్టం ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. తర్వాత చేయబోయే సమీక్షనాటికి సంబంధిత సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. చనిపోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాధితులందరి జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖతో నష్టపోయిన ప్రతీ కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.'రాష్ట్రంలో కరెంట్ షాక్ ఘటనలు చాలా జరుగుతున్నాయి. అధికారులంతా ఈ అంశంపై దృష్టిసారించాలి. నిత్యం నివేదికలు సిద్ధం చేసుకోవాలి. విద్యుత్ లైన్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చనిపోయిన వారికి ఎంతో కొంత నష్టపరిహారం ఇవ్వడం మా ప్రభుత్వ విధానం కాదు. బాధిత కుటుంబాలందరినీ అన్ని రకాలుగా ఆదుకుంటాం' అని రవి కుమార్ అన్నారు.

## అమెరికాలోరోడ్డు ప్రమాదం: తెలుగు విద్యార్థి మృతి

రంజిత తన స్నేహితుడు విజయ్‌తో కలిసి అట్లాంటాలో ఉంటున్నారు. అగస్టు 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో రంజిత్ మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా తీసుకురావాలని అట్లాంటాలో ఉన్న భారత ఎంబసీ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రంజిత్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సహాయ సహకారాలు అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు కొత్తూరు సత్యనారాయణ కన్నీంటితో వేడుకుంటున్నాడు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర యంత్రాంగాలు స్పందించి మృతదేహాన్ని త్వరగా తీసుకరావాలని స్థానికులు, బంధువులు కోరుతున్నారు.

## 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తి అవుతుందా?

విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తా.. ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్.. సంపూర్ణ రుణమాఫీ అయిందో? లేదో? రైతులనే అడుగుదాం? నీ చరిత్ర ఏందో నా చరిత్ర ఏందో ప్రజలకు తెలుసు. మాట తప్పే చరిత్ర నీది? కొడంగల్‌లో ఓడితే రాజీనామా చేస్తా అని చెప్పి మాట తప్పింది నువ్వు తెలంగాణ కోసం మాట మీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర నాది. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన.. కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసం. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయండి రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట పెట్టాలిరేవంత్ పరిపాలనలో ఎ÷-లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్.. రుణమాఫీ చేయనందుకు రాజీనామా చేయాల్సింది నువ్వే.. సిగ్గులేకుండా నన్ను రాజీనామా చేయమంటున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల మీద ఒట్టేసి చెప్పారని.. చివరకు దేవుళ్ళను కూడా మోసం చేశారన్నారు. ఆ పాపం ఊరికే పోదన్నారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని తానే ఆ దేవుళ్ళ వద్దకు వెళతానన్నారు. పాపత్ముని క్షమించు, మా ప్రజలను హానీ చేయొద్దని దేవుళ్ల వద్దకు వెళ్లి మొక్కుకుంటా. సీఎం నన్ను బాడి షేమింగ్ చేస్తున్నారు. అది విజ్ఞతేనా?.. ప్రశ్నించే వాళ్లు చావాలని కోరుకుంటున్నారు. రేపు చంపడానికి కూడా వెనకాడరని అనుమానం ఉంది. అయినా మేం భయపడడం. నన్ను ప్రశ్నించే నైతిక అర్హత రేవంత్ రెడ్డికి లేదు. నువ్వు తప్పు చేసి మమ్మల్ని ప్రశ్నిస్తున్నావ్. త్వరలోనే రైతుల పక్షాన బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుంది అని వెల్లడించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేయలేదని నేను ప్రశ్నించా. ఆగస్టు15లోపు చేస్తానని మరో తేదీ చెప్పునవ్. ఆగస్టు 15వరకు కూడా పూర్తి చేయలేదు. భౌతిక దాడులకు పురిగొల్పుతున్నారు. కాంగ్రెస్ గుండాలతో నా క్యాంప్ ఆఫీసుపై దాడి చేయించారు. ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా? మేము అధికారంలో ఉన్నపుడు దాడులు చేస్తే ఉండేవారా అంటూ హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## నాగ్‌పూర్‌లో విషాద ఘటన:పాణాలు తీసిన రీల్స్ సరదా

స్థానిక పర్యటక ప్రాంతమైన మకర్‌ధోక్డా డ్యామ్‌కు వెళ్లాడు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ డ్యామ్ నిండి అలుగుపారుతోంది. దీంతో టూరిస్టులను ఆకర్షిస్తోంది. దీన్ని చూసేందుకు వెళ్లిన ఆకాశ్.. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ప్రమాదకర స్టంట్‌కు యత్నించాడు.ఈ ముగ్గురు నీరు పారుతున్న డ్యామ్ గోడను ఎక్కేందుకు ప్రయత్నించారు. వీరిలో ఆకాశ్ ఒక్కడే డ్యామ్ పైకి చేరగలిగాడు. మిగతా ఇద్దరు అతడిని కిందకు తీసుకొచ్చేందుకు చేయందించగా.. బ్యాలెన్స్ కోల్పోయి ప్రమాదవశాత్తూ అతడు డ్యామ్‌లో పడిపోయాడు. అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు గాలింపు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కొన్ని గంటల తర్వాత అతడి మృతదేహాన్ని గుర్తించారు. ఇందుకు సంబంధించిన భయానక దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశశ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడించింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు.ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు.వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని, కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో బాధితురాలికి తక్షణ న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు.సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో అమర్చిన కెమెరాల పూర్తి నివేదిక ఇవ్వాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం వైద్య సేవలను నిలిపివేస్తుంటారు. కానీ కోల్‌కతా ఘటనపై ప్రయివేట్ ఆసుపత్రుల వైద్యులు 24 గంటల పాటు ఓపీ సేవలను నిలిపివేశారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు తెలంగాణలో అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తోంది. కోల్‌కతా ఘటన అత్యంత హేయమని, బాధ్యులను ఇప్పటిరవకు గుర్తించకపోవడం, వైద్యులకు తగిన భద్రత, రక్షణ లేకపోవడం అన్యాయమని ఐఎంఏ నాయకులు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా పలు పట్టణాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేశారు. కోల్‌కతా ఘటనపై సీబీఐ విచారణను వేగవంతం చేసి నిందితులందరినీ అరెస్ట్ చేయాలని వైద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఐఎంఏ పిలుపుతో శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ఓపీ సేవలను నిలిపి వేస్తున్నట్లు రాష్ట్రంలోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రులు ప్రకటించాయి. అపోలో, కిమ్స్, స్టార్, యశోద, రెయిన్‌బో, కిమ్స్-సన్స్÷న్ ఆసుపత్రులు సహా వివిధ ఆసుపత్రుల్లో 24 గంటలపాటు ఓపీ ఉండబోదని, ఎమ్జర్గ÷న్సీ సేవలు అందిస్తామని వెల్లడించాయి.

# ఫ్యూచర్ సిటీకి అనుగుణంగా సౌకర్యాలు

తీసుకుంటోంది. అందులో భాగంగా మెట్రోను కూడా అక్కడి వరకు విస్తరించాలని ఆలోచిస్తోంది. ఇది ఎంత వరకు సాధ్యం, ఏ మార్గంలో ఇది సాధ్యమనే విషయాలపై అధ్యయనం చేయాలని నిర్ణయానికి అధికారులు వచ్చారు.÷ట్రో రెండో దశ విస్తరణ ప్రక్రియ వేగంగా సాగుంది. ఈ విస్తరణ ముచ్చర్ల వరకు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు విస్తరణ ప్రణాళికలు రెడీ చేస్తున్నారు. శంషాబాద్ వరకు మెట్రో విస్తరించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పుడు ఆది ముచ్చర్ల వరకు పొడిగించాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరిస్తే జరిగే పరిణామాలు, ఫీజిబులిటీ, అలైన్మెంట్, రూట్, భూసేకరణ ఇలా ప్రతి అంశంపై అధికారులు క్షణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. అన్నింటినీ పరిశీలించిన తర్వతా రెండో దశ విస్తరణలో భాగంగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లైతే ఇప్పటి వరకు అనుకున్న విస్తరణ మరింతగా పెరిగిచే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు 78.5 కిలోమీటర్ల మేర విస్తరించాలని అనుకున్నారు. కానీ ఇందులో ముచ్చర్ల చేరితే మాత్రం అంచనా వ్యయం, కిలోమీటర్లు పెరగొచ్చు. పది కోట్ల వరకు ఖర్చు అంచనా పెరగొచ్చని అంటున్నారు. ఎందుకంటే శంషాబాద్ నుంచి ముచ్చర్లకు మెట్లో నడపాలంటే మరో 35 కిలోమీటర్లు అదనంగా ట్రాక్ వేయాల్సి ఉంటుంది. శంషాబాద్ నుంచే కాకుండా నగరంలోని ఇతర మెట్రో మార్గాల నుంచి కూడా ముచ్చర్లకు వెళ్లేలా ఎ÷-లాన్ చేస్తున్నారు. ముచ్చర్లలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం ప్రభుత్వం భారీగా ఎ÷-లాన్ చేస్తోంది. ఇక్కడ దాదాపు 20 వేల ఎకరాలను సేకరించింది. దాన్ని వివిధ జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తోంది. ఐటీ హబ్‌లు, స్పోర్ట్స్ మైదానాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పర్యాటకం, వినోదం అన్నింటికీ ఇక్కడ స్థానం ఉండేలా ఎ÷-లాన్ చేస్తోంది ప్రభుత్వం. ఈ మధ్య అమెరికా వెళ్లిన రేవంత్ రెడ్డి టీం ఈ ముచ్చర్లలో కట్టబోయే సిటీనే ఎక్కువగా ప్రమోట్ చేశారు. ఏఐ టెక్నాలజీతో నిర్మించబోతున్న నగరంగా చెప్పుకొచ్చారు. అందుకే అన్ని మౌలిక సదుపాయాలు అక్కడ ఉండేలా ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు సమస్య లేకుండా ఉండేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సిఎం సమీక్ష



పనిచేయాలన్నారు. త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. హకీంపేట లేదా గచ్చిబౌలిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రతిపాదించారు. స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ సైన్స్ సహా సుమారు డజనుపైగా కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల సియోల్‌లో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యానికి కేఎన్ఎఎస్‌యూ ప్రాథ మికంగా అంగీకరించిందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# డాక్టర్ హత్యాచార కేసులో మమతా బెనర్జీ విఫలం

### తక్షణమే సిఎం పదవికి రాజీనామా చేయాలి
### నిర్భయ తల్లి ఆశాదేవి డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్17(ప్రజామంటలు): కోల్‌కతా ట్రైనీ డాక్టర్ పాశవిక అత్యాచారం, హత్య కేసుపై 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ కేసు బాధితురాలు 'నిర్భయ' తల్లి ఆశా దేవి ఘాటుగా స్పందించారు. కేసును సమర్ధవంతంగా పరిష్కరించడం, చర్యలు తీసుకోవడంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విఫలమయ్యారని, ఆమె తక్షణం సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎంకు ఉన్న అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవడానికి బదులుగా నిరసనల పేరుతో ప్రజల దృష్టి మరలిచేందుకు మమత ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ వైద్యురాలు ఆగస్టు 9న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. హత్యకు ముందు అత్యాచారానికి గురైనట్టు పోస్ట్‌మార్టం నివేదిక వెల్లడించింది. ఈ ఘటనపై మెడికల్ కాలేజీ విద్యార్థినులు, డాక్టర్లతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. బాధితురాలికి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. మమతా బెనర్జీ స్వయంగా మహిళ అయి ఉండి, అందునా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తక్షణ కఠిన చర్యలు తీసుకుని ఉండాల్సిందని, దీనికి బదులుగా నిరసనల పేరుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆశాదేవి విమర్శించారు. పరిస్థితిని హ్యాండిల్ చేయడంలో విఫలమైన మమతా బెనర్జీ రాజీనామా చేయాలన్నారు. రేపిస్టులపై కోర్టులు తక్షణ చర్యలు తీసుకునేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా కదలకుంటే దేశంలోని ఏదో ఒక చోట



ప్రతిరోజూ ఇలాంటి ఘటనలే పునరావృతమవుతాయని అన్నారు. కోల్‌కతా మెడికల్ కాలేజీలో మహిళకు రక్షణ లేకపోవడం, వారిపై అత్యంత పాశవికంగా దాడులు జరుగుతుండటం చూస్తే దేశంలోని మహిళలకు ఎలాంటి భద్రత ఉందో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటన జరిగిన మరుసటి రోజే ఈ నేరంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని బెంగాల్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. అనంతరం పోలీసు విచారణలో లోపాలని కోల్‌కతా హైకోర్టు తప్పుపడుతూ కేసును సీబీఐకి అప్పగించింది.

# రామ్‌సర్ ప్రదేశాలు జీవవైవిధ్యానికి నిలయాలు

## (దేశంలో ఆగస్టు 14 న మూడు రామ్‌సర్ ప్రదేశాలు ప్రకటించిన సందర్భంగా)

భారత స్వాతంత్ర్య దినోత్సవం 2024 నాడు మనదేశంలో మరో మూడు రామ్‌సర్ ప్రదేశాలు ప్రకటించబడ్డాయి. ఇందులో రెండు తమిళనాడు లోని నంజరాయన్ పక్షుల అభయారణ్యం, కజువేలి పక్షుల అభయారణ్యం. మరొకటి మధ్యప్రదేశ్‌లోని తవా రిజర్వాయర్. ఈ మూడింటితో వీటి సంఖ్య దేశంలో 85 కి పెరిగింది. ఇవి సుమారు 13,58,068 హెక్టార్ల విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. కేవలం 2014 నుండి 2024లో 59 కొత్తగా చేర్చడం గమనార్హం. ఇవి దేశంలో తమిళనాడులో (18), ఉత్తరప్రదేశ్ (10) ఉన్నాయి. bభారతదేశం లోని రామ్‌సర్ చిత్తడి నేలలు 18 రాష్ట్రాలలో దేశంలోని మొత్తం చిత్తడి నేల ప్రాంతంలో 10% ఆక్రమిస్తున్నాయి. మరే ఇతర దక్షిణాసియా దేశాలలో ఇన్ని రామ్‌సర్ ప్రదేశాలు లేవు.

**రామ్‌సర్ కన్వెన్షన్:**
చిత్తడి నేలల యొక్క అపారమైన విలువను, వాటి రక్షణ, పరిరక్షణ యొక్క తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పేందుకు ఇరాన్ దేశంలో రామ్‌సర్ నగరంలో 2 ఫిబ్రవరి 1971న సమావేశం జరిగింది. ఈ కన్వెన్షన్ చిత్తడి నేలల పరిరక్షణ, స్థిరమైన ఉపయోగం కోసం చేసిన ఒక అంతర్జాతీయ ఒప్పందం. అందువల్ల ఈ సమావేశానికి రామ్‌సర్ కన్వెన్షన్ అని పేరు పెట్టడం జరిగింది. ఇందులో మనదేశం కూడా పాల్గొంది. కానీ 1 ఫిబ్రవరి 1982న కన్వెన్షన్‌పై మన దేశం సంతకం చేసింది. 1982 నుండి 2013 వరకు 26 రామ్‌సర్ ప్రదేశాలు జాబితాకు జోడించబడ్డాయి.

**రామ్‌సర్ ప్రాంతం:**
రామ్‌సర్ ఒప్పందం కింద జాబితా చేయబడిన ఏదైనా చిత్తడి నేల ప్రాంతాన్ని పరిరక్షించడం, దాని సహజ వనరులను స్థిరమైన వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లయితే దానిని రామ్‌సర్ ప్రాంతం అంటారు. ఇవి అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన చిత్తడి నేలలు. ఇవి మార్ష్ , ఫెన్, పీట్‌ల్యాండ్ లేదా నీటి ప్రదేశాలను వంటి చిత్తడి నేలలను కలిగి ఉంటాయి. మార్ష్ అనేది నీరు భూమిని చాలా కాలం పాటు కప్పి ఉంచే భూభాగం. ఫెన్ అంటే గడ్డితో కూడిన వృక్షసంపదతో లోతట్టు నేల. పీట్‌ల్యాండ్ అనగా కుళ్ళిపోతున్న మొక్కల సేంద్రీయ పదార్థాలను కలిగి ఉండే నేల. ఇవి మంచినీటి సరస్సులు, మడ అడవులు, ఎత్తైన సరస్సులతో సహా విభిన్న పర్యావరణ వ్యవస్థలను కలిగి ఉంటాయి. వాటి పర్యావరణ ప్రాముఖ్యత, జీవవైవిధ్య పరిరక్షణ, నీటి శుద్ధీకరణ, స్థానిక ప్రజలకు జీవనోపాధి మద్దతు, సహకారం కోసం ఇవి గుర్తించ బడతాయి. రామ్‌సర్ ప్రపంచంలోనే అతిపెద్ద రక్షిత ప్రాంతాలను కలిగి ఉండే జాబితా. ప్రపంచవ్యాప్తంగా 172 దేశాల భూభాగాల్లో 25 లక్షల చదరపు కిలోమీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో 2,400 పైగా రామ్‌సర్ ప్రాంతాలు ఉన్నాయి. ప్రపంచం లోని మొట్టమొదటిది ఆస్ట్రేలియాలోని కోబోర్గ్ ద్వీపకల్పం. దీనిని 1974లో గుర్తించారు. సుమారు 1,20,000 చ.కి.మీ. విస్తీర్ణంతో బ్రెజిల్‌లోని రియో నీగ్రో, 60,000 చ.కి.మీ విస్తీర్ణంతో డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఎన్‌గిరి తుంబ మైందోంబే, కెనడాలోని క్వీన్ మౌడ్ గల్ఫ్ అతిపెద్ద ప్రాంతాలు. బ్రిటన్ ప్రస్తుతం 175, మెక్సికో 144 ప్రాంతాలతో మొదటి, రెండవ స్థానాలలో ఉన్నాయి. మనదేశం మూడవ స్థానంలో ఉంది. కన్వెన్షన్ రక్షణలో 1,48,000 చదరపు కిలోమీటర్లతో బొలీవియా అతిపెద్ద ప్రాంతాన్ని కలిగి ఉంది.

**నంజరాయన్ పక్షుల అభయారణ్యం:**
నంజరాయన్ సరస్సు తమిళనాడులో పెద్దగా లోతులేని చిత్తడి నేల. 191 జాతుల పక్షులు, 87 రకాల సీతాకోకచిలుకలు, 7 జాతుల ఉభయచరాలు, 21 రకాల సరీసృపాలు, 11 రకాల చిన్న క్షీరదాలు, 77 జాతుల మొక్కలు ఈ సరస్సు, దీని చుట్టుపక్కల ఉన్నాయి. ఇది నివాస పక్షి జాతులకు గూడు ఆవాసంగానూ, ఆహారం పొందడానికి అనుకూలంగా ఉంటుంది. వలస కాలంలో చాలా వలస పక్షులు ఈ సరస్సును తమ ఆహారం కోసం వస్తాయి. ఇది వ్యవసాయ అవసరాలకు ముఖ్యమైన నీటి వనరుగా కూడా ఉంది. భూగర్భజలాల పునరుద్ధరణలో ఈ సరస్సు కీలక పాత్ర పోషిస్తుంది. తమిళనాడు రాష్ట్రం దీనిని రాష్ట్ర 17వ పక్షుల అభయారణ్యంగా ప్రకటించింది.

**కజువేలి పక్షుల అభయారణ్యం:**
ఇది కోరమాండల్ తీరంలో ఉండే ఉప్పునీటి సరస్సు. ఇది 5151.6 హెక్టార్ల విస్తీర్ణం కలిగి ఉంది. అధికంగా జీవవైవిధ్యం ఉండే చిత్తడి నేలలలో ఒకటి. ఇది వలస జాతుల పక్షులకు, నివాస జాతులకు, చేపలకు సంతానోత్పత్తి ప్రదేశం. అవిసెన్నియా జాతులను కలిగి ఉన్న అత్యంత క్షీణించిన మడ అడవులు ఉప్పునీటి ప్రాంతాలలో కనిపిస్తాయి. మునుపటి సంవత్సరాలలో ఈ ప్రాంతం ఉష్ణమండల పొడి సతత హరిత అడవులకు నిలయంగా ఉండేది. ఈ ప్రాంతంలో అనేక వందల హెక్టార్లలో రీడ్ (ట్రైఫాంగుస్టాటా) కనిపిస్తుంది.

**తవా రిజర్వాయర్:**
మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద రక్షిత ప్రాంతం. ఇది ఇటార్సి నగరానికి సమీపంలో ఉంది. తవా, దేన్వా నదుల సంగమం వద్ద నిర్మించబడింది. మలానీ, సోన్‌భద్ర నాగద్వారి నదులు తవా రిజర్వాయర్ యొక్క ప్రధాన ఉపనదులు. తవా నది నర్మదా నదికి అతి పొడవైన ఉపనది. ఇది ప్రధానంగా సాగునీటి అవసరాల కోసం నిర్మించబడింది. తరువాత విద్యుత్ ఉత్పత్తి, ఆక్వాకల్చర్ కోసం ఉపయోగించబడింది. ఇక్కడ మొత్తం 20,050 హెక్టార్లు మునిగిపోయింది. సాత్పురా టైగర్ రిజర్వ్ లోపల ఇది ఉంది. నీటి వృక్షజాలానికి, పక్షులు, అడవి జంతువులకు ఈ రిజర్వాయర్ ముఖ్యమైనది. చాలా అరుదైన అంతరించిపోతున్న జాతుల మొక్కలు, సరీసృపాలు, కీటకాలు ఇక్కడ కనిపిస్తాయి. అనేక స్థానిక, వలస పక్షులకు ముఖ్యమైన నివాసం. పర్యావరణ, పురావస్తు, చారిత్రక, అటవీ పరంగా అనేక ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. రిజర్వాయర్ యొక్క మొత్తం పరీవాహక ప్రాంతం 5,98,290 హెక్టార్లు.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

# తెలంగాణలో విస్తరించిన ఆవర్తనం

### ఉత్తరాంధ్రలో వర్షాలకు అవకాశం

అమరావతి,ఆగస్ట్17 (ప్రజామంటలు): ఐఎండీ సూచనల ప్రకారం ఉత్తర కర్ణాటకను ఆనుకొని ఉన్న తెలంగాణ ప్రాంతంలో ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.
సోమవారం.. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, నెల్లూరు, కర్నూలు, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు చెట్ల కింద, పోల్స్, టవర్స్ కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు.



# నిజాంకు తల ఒగ్గని వీర వనిత ఆది లక్ష్మి దేవమ్మ

### ఆగస్టు 18....మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

తమ ఆత్మగౌరవం నిలబెట్టు కోవడం కోసం, పరంపరానుగత హక్కు కోసం, జీవించే హక్కు కోసం ఎందరో సుదీర్ఘంగా సాగిన స్వాతంత్ర్య సమరంలో అసామాన్య రీతిలో పాలు పంచుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి ఎంతో మంది వీరవనితలు సైతం తాము తక్కువేమీ కాదని నిరూపించారు. అలాగే నిజాం వ్యతిరేక పోరాటం లోనూ భాగస్వాములు అయిన వారిలో వీర వనిత లు కూడా ఉన్నారు. చరిత్ర పుటల్లో చోటు దక్కించు కున్నారు. అలాంటి వీర వనితలలో గద్వాల సంస్థానాధీశురాలు మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ అగ్ర భాగాన నిలిచింది. ముష్టిపల్లి ఇంటిపేరు కలిగిన గద్వాల సంస్థానా ధీశులు పాకనాటి రెడ్లు కాగా, వారి ప్రథమ రాజధాని రాజపత్రాల్లో కేశవనగరంగా పేర్కొన బడిన పూడూరు. వీరు గధ, వాలు అనే ఆయుధాలను ఉపయో గించి శత్రువులపై విజయం సాధించడం వలన వీరు నిర్మించిన నగరానికి గదవాలు అనే పేరు వచ్చింది. అనంతరం గద్వాలగా వ్యవహరించ బడుతున్నట్లు చరిత్ర కారుల భావన.. గద్వాల సంస్థానానికి ఆధ్యుడు పెద్ద సోమ భూపాల్ (సోమనాద్రి). గద్వాల సంస్థానాన్ని పరిపాలించిన చివరి పాలకురాలు మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ.

వాస్తవానికి గద్వాల్ సంస్థాన పాలకులు హైదరాబాద్ నిజాంకు సామంతులు. సంస్థానం ఒకప్పుడు రాయ చూరు జిల్లాలో భాగంగా ఉండేది. తర్వాత అవిభక్త మహబూబ్ నగర్, ఇప్పుడు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గద్వాల్ . జిల్లాలోని కోటల న్నిటి లోకి ప్రసిద్ధిచెందిన గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు అలియాస్ నల్ల సోమనాద్రి సా.శ.1662లో కృష్ణా నది తీరాన గద్వాల కోట నిర్మించి తుంగభద్రకు దక్షిణాన రాజ్యాన్ని బనగానపల్లె, ఆదోని, సిరివెళ్ల, నంద్యాల, సిద్ధాపురం, ఆత్మకూరు, అహోబిళం, కర్నూలు మొదలైన ప్రాంతాలకు విస్తరింప జేశాడు. ఈ సంస్థానం కింద 103 పెద్ద గ్రామాలు, 26 జాగీరులు ఉండేవి. ఇదే కోటలో చెన్నకేశవ స్వామి దేవాల యాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. సంస్థానపు వీర వనిత మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ విగ్రహాన్ని కూడా ఇటీవలి కాలంలో ఏర్పాటు చేశారు.

కాకతీయ సామ్రాజ్య పతనం తర్వాత గద్వాల సంస్థానా ధీశులు బహుమనీ సామ్రాజ్యం సామంతులు అయ్యారు. వంశ చరిత్ర ప్రకారం గద్వాలను పెద్ద వీరారెడ్డి, పెద్దన్న భూపాలుడు, సర్గారెడ్డి, వీరారెడ్డి, కుమార వీరారెడ్డి తదితర ప్రముఖ సంస్థానా ధీశులు పరిపాలిం చారు. 1663 నుండి 1950 వరకు గద్వాల సంస్థానాధీశుల ఆధీనంలో ఉండిన ఈ కోట, సంస్థానాల రద్దు తరువాత ప్రభుత్వ పరమైంది.

ఇక అసలు విషయానికి వస్తే...మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ గద్వాల సంస్థానాన్ని పాలించిన మహారాణి. రాజా చిన సీతారామభూపాలుని భార్య. ఆయన అనంతరం 1946 నుండి 1949 వరకు పాలన కొనసాగించింది. ఆమె సంస్థానపు చివరి పాలకురాలు కూడా. నిజాం నవాబును ఎదురించిన వీరవనిత. గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించింది. సీతారామ భూపాలునికి సంతానం లేక పోవడంచే నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తమ రాజ్యంలో గద్వాల సంస్థానాన్ని కలుపుకుంటే, రాణి న్యాయ పోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకున్న వీరనారి.

1947లో నిజాం పాలనలో గద్వాల సంస్థానానికి ఆది లక్ష్మీ దేవమ్మ సామంత రాణి. ఆమె హైదరాబాద్ రాష్ట్రాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వం లోని దళాలకు సహాయం చేసి, ఆ దళాలు గద్వాల్ మీదుగా హైదరాబాద్ రాష్ట్రంలోకి ప్రవేశించేలా చేసింది. అలా1663లో రాజా పెద సోమభూపాలుడి పాలనతో ప్రారంభమైన గద్వాల సంస్థానపు పాలన 1949లో మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ పాలనతో ముగిసింది. గద్వాల సంస్థానాధీశులు సాహితీ ప్రియులు. కోటలో తరుచుగా సాహిత్య సభలు జరిగేవి. కవులకు సంస్థానా ధీశులు బహుమతు లను కూడా అంద జేసేవారు. చిన సోమ భూపాలుని హయంలో అష్టదిగ్గ జాలనే ఎనిమిది మంది కవులుండే వారు.. వీరి కాలంలో సాహిత్యం విల సిల్లింది. అలా గద్వాలకు విద్వద్గద్వాల అని పేరు వచ్చింది.

మహారాణి ఆది లక్ష్మి దేవమ్మ గద్వాల నుంచి ఇద్దరు చేనేత కళాకారులను ఉత్తరప్రదేశ్ లోని వారణాసికి పంపి బనారస్ జరీ చీరలను నేసేందుకు శిక్షణ ఇప్పించింది. గద్వాల చీర తెలంగాణ



చేనేత పరిశ్రమకు ఆలవాలం. గద్వాల్లో తయార య్యే చీరలు దేశంలోనే మన్ని కైనవి, పేరెన్నిక గన్నవి. ఇక్కడి నుంచి దేశం లోని ప్రముఖ పట్టణాలకు కళాత్మక చీరలు ఎగుమతి అవుతాయి.

సుమారు నాలుగు శతాబ్దా లుగా గద్వాల సంస్థానా ధీశుల కాలం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే సంప్రదాయం ఉంది. నాటి రాజు సీతారాం భూపాల్ గద్వాల సంస్థానాధీశుల ఇష్టదైవమైన వెంకటేశ్వర స్వామి వారికి పంచెలను సమర్పించే పద్ధతిని ప్రవేశ పెట్టాడు. ఆయన వారసులు నేటికికూడా ఈ పద్ధతిని కొనసాగిస్తున్నారు.

1949 లో సంస్థానాల, జాగీర్దా రుల పాలనలు రద్దు కావటంతో రాణి సంస్థానపు ఆస్తులను, చారిత్రాత్మక గద్వాల కోటను ప్రభుత్వ పరం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరువాత 1962లో జిల్లాలోనే మొట్ట మొదటి డిగ్రీ కళాశాలను ఈ కోటలోపల ఏర్పాటు చేసింది. డిగ్రీ కళాశాల పేరు కూడా రాణి పేరు మీదుగా మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ (మాల్డ్) డిగ్రీ కళాశాలగా పెట్ట బడింది. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటైన మొదటి డిగ్రీ కళాశాల. మహా రాణి ఆది లక్ష్మి దేవమ్మ 1953 ఆగస్టు 18న మరణించింది.

# నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**జగిత్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమమును 18వ తేదీ ఆదివారం జగిత్యాల పట్టణమునందు సమీకృత జిల్లా అధికారుల సముదాయము జగిత్యాల నందు ఉ. 11.00 గం. లకు జయంతి కార్యక్రమము నిర్వహించబడును. కావున జిల్లా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, గౌడ బి.సి. సంఘ ప్రతినిధులు, జిల్లా బి.సి. కులాల సంఘ ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు అందరూ పాల్గొనగలరని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎబివిపి ఆందోళన



**జగిత్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు) :** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల ఏబివిపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఏబివిపి నాయకులు, కాలేజ్ విద్యార్థులు తో ర్యాలీ నిర్వహించి, స్థానిక తహశీల్ చౌరస్తా వద్దకు చేరుకొని మానవహారంగా ఏర్పడి ధర్నా ఆందోళన నిర్వహించారు. దీంతో గంటసేపు ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సందర్భంగా ఏ బివిపి నాయకుడు మల్యాల రాకేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక పై చదువులకు వెళ్ళలేక పోతున్నారని వాపోయారు. గత ప్రభుత్వం కూడా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. లేనిచో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# గార్డియన్ స్కూల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు






**జమ్మికుంట (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ అన్ని బంధాల కన్నా ప్రపంచంలో అన్నా చెల్లెల బంధం గొప్పదని అన్నా చెల్లెలు మధ్య ప్రేమ ఆప్యాయతలు ఎల్లవేళలా ఉండాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆకర్షణ ను స్పూర్తిగా తీసుకోవాలి... అభినందించిన రాష్ట్రపతి

## ఇండిపెండెన్స్ డే ఎట్ హోమ్ రిసెప్షన్ లో పాల్గొన్న 'ఆకర్షణ'



**సికింద్రాబాద్ ఆగస్ట్ 17 (ప్రజామంటలు ) :** తన పేరెంట్స్ ఇచ్చిన పాకెట్ మనీతో బుక్స్ కొని అనాధ ఆశ్రయాలు, స్కూళ్ళల్లో లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్న హైదరాబాద్ కు చెందిన 12 ఏండ్ల 'ఆకర్షణ' ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. రాష్ట్రపతి భవన్ నుంచి అందిన ఆహ్వానం మేరకు ఈనెల 15న న్యూఢిల్లీలో జరిగిన ఇండిపెండెన్స్ డే వేడుకల్లో ఆకర్షణ తన పేరెంట్స్ తో కలసి వెళ్ళి, అటెండ్ అయింది. రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఎట్ హోమ్ రిసెప్షన్ లో దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన విశిష్ట అతిథులతో కలసి ఆకర్షణ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలసి, ఆశీర్వదం తీసుకున్నారు. చిన్న వయస్సులోనే పరులకు సేవా చేయాలనే భావన రావడం అభినందనీయమని, సొంతంగా లైబ్రరీలను ఏర్పాటు చేసి, ఇతరులకు విద్యా జ్ఞానం కల్పిస్తున్న ఆకర్షణను స్పూర్తిగా తీసుకోవాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. హెచ్పీసీ లో 8 వ క్లాస్ చదువుతున్న ఆకర్షణ ఇప్పటివరకు 15 లైబ్రరీలను ఏర్పాటు చేసిందని, 25వ లైబ్రరీ ప్రారంభోత్సవానికి వస్తానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమకు చెప్పారని ఆకర్షణ తండ్రి సతీష్ తెలిపారు. హైదరాబాద్ మెట్రోస్టేషన్ లల్లో కూడ ఆకర్షణ త్వరలో లైబ్రరీలను ఏర్పాటు చేయబోతుందన్నారు. రాష్ట్రపతి మేడమ్ ఇచ్చిన ప్రోత్సాహంతో మున్ముందు తాము మరిన్ని సేవా కార్యక్రమాలను చేయడానికి ఉత్సాహం వచ్చిందని ఆకర్షణ, ఆమె తండ్రి సతీష్ తెలిపారు.

# కోల్ కతా అత్యాచార, హత్య ఘటన బాధాకరం దోషులను త్వరగా పట్టుకొని శిక్షించాలి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్




**జగిత్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు) :** కోల్ కతాలో ఇటీవల జరిగిన పీజీ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన ను తీవ్రంగా నిరసిస్తూ శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి సేవలను నిలిపి వేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర విభాగం పిలుపు మేరకు జగిత్యాల ఐఎంఎ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వైద్యుల, మెడికల్ రిప్రజెంటేటివ్స్ వారి ఆధ్వర్యం లో నిరసనకు ఎమ్మెల్యే సంజయ్ మద్దతు ప్రకటించి, సంఘీభావం తెలిపారు. అనంతరం వైద్యుల తో కలిసి ర్యాలీ లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూం.కోల్ కతా లో జరిగిన ఘటన చాలా బాధాకరమని, కోల్ కతా ప్రభుత్వం చట్ట బద్ధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని పీజీ విద్యార్థి అత్యాచారం హత్య దోషులను పట్టుకొని, శిక్ష విధించాలని పేర్కొన్నారు.ఐఎంఎ పక్షాన మహిళలు, వైద్యుల పై ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మెడికల్ కాలేజి సెమినార్ హాల్ లో ఈ ఘటన జరగడం దారుణమన్నారు. రాష్ట్రంలో అత్యవసర విభాగ సేవలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు సేవ చేసే వైద్యులపై ఇలాంటి ఘటనలు బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాష్ట్రంలో వైదుల రక్షణకు తన వంతుగా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డా.తాటి పాముల సురేష్, ప్రధాన కార్యదర్శి డా. అజయ్, వైద్యులు, జగిత్యాల డెంటల్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం కమిటీ సభ్యుడు మృతి అంత్యక్రియలకు హాజరైన

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుటుంబ సభ్యులకు 50 వేల ఆర్థిక సాయం

**జమ్మికుంట ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ రమేష్ శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో చనిపోయారు. బండ రమేష్ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ గెలుపులో, హుజురాబాద్ బై ఎలక్షన్ లో మరియు తీన్మార్ మల్లన్న టీం తరఫున ఎక్కడ పిలుపు ఇచ్చిన అక్కడికి వచ్చి వర్క్ చేసేవాడు అటువంటి నాయకుడు మరణించడం పట్ల తీన్మార్ మల్లన్న హుజురాబాద్ పట్టణానికి వచ్చి కుటుంబాన్ని ఓదార్చి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చి 50,000 ఆర్థిక సహా యం చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజిని కుమార్ వివిధ జిల్లాల తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం ఇంచార్జ్ కొంగంటి రాజకుమార్, కమలాపూర్ మండల ఇంచార్జ్ కోవ రాజ్ సాగర్. వర్ధన్నపేట మండలం ఇంచార్జ్ సందీప్, మండల పార్టీ అధ్యక్షులు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తీన్మార్ మల్లన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉన్మాదులపై ఉక్కు పాదం మోపేలా చట్టాలు ఉండాలి



## వంగర పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్

**భీమదేవరపల్లి ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** పశ్చిమబెంగాల్ రాష్ట్రం రాజధాని కోల్‌కతా ఆర్‌జికర్ వైద్య కళాశాలలో జరిగిన వైద్య పీజీ విద్యార్థి మోహితపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్యపై తెలంగాణ ప్రజా, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం వంగర ఆధ్వర్యంలో పిహెచ్సిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ, సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వెంటనే బాధిత కుటుంబానికు న్యాయం చేయాలని, దోషులను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు వైద్యం అందిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులపై ఇలాంటి హత్యాకాండకు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శారీరక ఉన్మాదులపై ఉక్కు పాదం మోపే విధంగా చట్టాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వంగర పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 4 గురు లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న కౌన్సిలర్ పంబాల రాంకుమార్, నాయకులు ధుమాల తిరుపతి, సుశీన్, నారాయణ, తదితరులు**

# కోరుట్ల మండలం సిహెచ్‌సి ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** కోరుట్ల మండల సిహెచ్‌సి ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఓ.పి. సేవలు, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి ని పరిశీలించారు. ఆసుపత్రిలో స్టాక్ పొజిషన్, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా మరియు ప్రసూతి సేవలను పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు, ఆహారము అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ప్రస్తుత గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. పాముకాటు మరియు కుక్క కాటు మందులు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ లో పాముకాటు మరియు కుక్క కాటు మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ని అదేశించారు. తదుపరి మెట్ పల్లి లోని జగ్గాసాగర్ లో హెల్త్ క్యాంపును సందర్శించి పరిసరాలను పరిశీలించి శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత మాదే...

## ప్రభుత్వ విప్ లక్ష్మణకుమార్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల ఆగస్ట్ 17 (ప్రజా మంటలు ) :** జర్నలిస్టులకు తమ న్యాయమైన కోరిక అయిన ఇళ్ల స్థలాలను ఇప్పించే బాధ్యతను తామే తీసుకుంటామని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లు అన్నారు.ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు గత 18 రోజులుగా వివిధ రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహించి 15 రోజుల నుండి జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక నిరసన దీక్షను చేపట్టారు. జర్నలిస్టుల దీక్షలకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు సంఘీభావం తెలిపి జర్నలిస్టుల న్యాయమైన కోరికలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల దీక్షలు 15 రోజులకు చేరిన నేపథ్యంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టు ల ఇండ్ల స్థలాల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యని స్వయంగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. జర్న లిస్ట్ లకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి కి అండగా ఉంటానని తనకు మాట ఇచ్చారన్నారు.ఎస్ ఆర్ ఎస్పీ భూమి తన పరిది ని దాటి సీసీఎల్ఏ కు సంబంధించింది కాబట్టి ప్రభుత్వంలోని అందరు ప్రజాప్రతినిధుల సహకారంతో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.జర్న లిస్టు ల కోటా లో ఇళ్ళ విషయం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉందనీ,ఇండ్ల మంజూరుకు మనస్ఫూర్తిగా కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

### జర్నలిస్ట్ లది న్యాయమైన కోరిక అని,



జర్నలిస్టుల్లో చాలామంది బీద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించదానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరి కోసం విధివిధానాలు ఖరారు చేస్తుందన్నారు. జగిత్యాల చుట్టుప్రక్కల రెవెన్యూ భూములు లేవని, ఎస్సారెస్పీ కి చెందిన స్థలం మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆ స్థలాన్ని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని జగిత్యాల జర్నలిస్టులు గత 15 రోజులుగా దీక్షలకు దిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ ప్రతినిధిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గత 15 రోజులుగా నిరవధిక నిరసన దీక్షను కొనసాగించారని, జర్నలిస్టుల సమస్యను పరిష్కరించదానికి తమ బాధ్యతగా భావించి కృషి చేస్తామన్నారు.జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,నిరసన దీక్ష విరమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ సభ్యులు సురేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, సీనియర్ జర్నలిస్టులు సంపూర్ణ చారి, మల్లారెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, మధుసూదన్, బండ స్వామి, హనుమంతు పటేల్, లక్ష్మారెడ్డి,ఆనంద్, వంశీ, భానుక శ్రీనివాస్,సిరిసిల్ల. రాజేందర్ శర్మ, జిల్లా సత్యం, పాము సత్యం, రాజేష్, జహీర్,హరికృష్ణ, చింత లక్ష్మణ్, చింత నరేష్, సామ మహేష్,రాజి రెడ్డి, శ్రీనివాస్, లింగమూర్తి, ఇట్టే రాజు, రాజకుమార్,రంజిత్, రఘు,శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల వెంకన్నకు ఘన నివాళులు

## అర్పించిన సామాజిక కార్యకర్త అంబాల ప్రభాకర్



**జమ్మికుంట ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** మడిపెల్లి గ్రామానికి చెందిన ఆకుల వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ హన్మకొండలోని రోహిణి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త అంబాల ప్రభాకర్ (ప్రభు) తన ప్రస్తుతం నివాసం ఉంటున్న జమ్మికుంటలోని దుర్గ కాలనీ వెళ్లి పార్దేవ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికీ ధైర్యాన్ని నింపారు. అదేవిధంగా హుజురాబాద్ మండలం ఎరుకల గూడెం గ్రామానికి చెందిన కాగిత లింగారెడ్డి తండ్రి మల్లారెడ్డి అకాల మరణం చెందడంతో శనివారం వారి స్వగ్రామానికి వెళ్లి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, శ్రీరామ్, ఒగ్గు కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నిరుద్యోగ యువతకు

## ఉపాధి నైపుణ్య శిక్షణకు

## దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు) :** జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఎల్. సాయిబాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ tgbestudycircle.cgg.gov.in లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోగలరు. హైదరాబాదు లోని కుషాయిగూడలో ఎల్జి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో రిఫ్రిజిరేటర్ ఎయిర్ కండిషనర్ ఎల్ టి వి ఓ ఎల్ ఈ డి మానిటర్ మైక్రోవేవ్ అండ్ వాటర్ ప్యూరిఫైయర్ 2 (100) మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్త యిన తర్వాత అకాడమీ వారే ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4 వేల చొప్పున భృతిని సంస్థ అందిస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నెంబర్ ను సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**జగిత్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు) :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసులను ఆర్డీవో విచారణలు జరిపారు. ఈ సందర్భంగా సారంగపూర్ మండలం అర్పపల్లి గ్రామానికి చెందిన లక్కడి గంగవ్వ, ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామానికి చెందిన దర్శనాల భూమలింగం లు వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద తమకు న్యాయంల చేయాలని ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భాదితుల కొడుకులు, కోడళ్లను, ఆర్డీవో విచారించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లాకమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపించారు. ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకులని,కొడళ్లను వాంగ్మూలం లను, సాక్ష్యాధారాలు పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న వారికి 6 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను, కోడళ్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆదేశించారు.కని పెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యతలపై కొడుకులకు, కోడళ్ళకు ఆర్డీవో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కమిటీ ప్రతినిధులు వి. ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం, సీనియర్ సహాయకులు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య తదితరులున్నారు.





జనగామ జిల్లా నెల్లుట్ల శ్రీనివాస్ నగర్ కాలనీ నెల్లుట్ల రవీందర్ రావు సారథ్యంలో జరిగిన నెల్లుట్ల పౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా జనగామకు చెందిన కవయిత్రి కొట్టె శ్రీలతకు సన్మానం.

# ప్రభుత్వ పాఠశాలకు దాతల సహాయంతో సౌండ్ సిస్టం (మైక్) అందజేత



**కొడిమ్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** తాము విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నతమైన స్థితిలో ఉండి తమ పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలనే సదుద్దేశంతో జిల్లా పరిషత్ హై స్కూల్ చెప్యాల్ (మం: కొడిమ్యాల) పాఠశాలకు రూపాయలు 17,000 (పదిహేడు వేల రూపాయలు) విలువ చేసే మైక్ సెట్ అందజేయడం జరిగింది. తాము చదువుకున్న పాఠశాలకు మైక్ సెట్ అవసరమున్నదనే విషయం తెలుసుకొని చెప్యాల వాస్తవ్యులు వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయ వృత్తిని చేయుచున్నటువంటి సాల్వాజి మధుసూదన్ రావు, గుగ్గిళ్ల జనార్ధన చారి, గుగ్గిళ్ళ శాంతి రాజు అనే ముగ్గురు ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి కి సౌండ్ సిస్టం అందజేయడం జరిగింది. సౌండ్ సిస్టం (మైక్ సెట్) అందజేసిన ముగ్గురికి ధన్యవాదములు తెలియజేశారు. ఇక ముందు కూడా పాఠశాలకు కావలసిన వసతులను కల్పించడానికి దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. దాతలను పలువురు పోషకులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, వి. రమణ రావు, కిషన్, రాము, విజయ్, బి. సురేష్, వై. రవీందర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలు వసతి గృహాలను స్వచ్ఛదనం పచ్చదనం చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలి...



**జనగామ ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలను స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో వసతి గృహాల పర్యవేక్షణ పై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాలను మరో నెల రోజులపాటు పొడిగించినందున పాఠశాలల్లో వసతి గృహాలలో చెత్తాచెదారం తొలగించాలని మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందజేసే ఆహార పదార్థాల సరఫరా స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా భోజనశాలను పరిశుభ్రంగా ఉంచాలని నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తూ అవసరమైతే వైద్య చికిత్సలు అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ కార్డు నిర్వహణ చేపట్టాలని వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులచే నమోదు చేయించాలన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో సరిత, డిఆర్ డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్, సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, దయానందరాణి, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపిత బ్రహ్మా కుమారీ లచే రాఖీ పౌర్ణమి మహోత్సవం



**కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని ప్రజాపిత బ్రహ్మా కుమారీ అక్కయ్య వాళ్లు మన లయన్స్ క్లబ్ సభ్యులకు రక్షాబంధన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రక్ష బంధన వేడుకలు కల్లూరు రోడ్‌లో గల ఈశ్వరీయ బ్రహకుమారి విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి అక్కయ్యలు మాట్లాడుతూ.... మన దేశ యువత చెడు దారిలో పోకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిదీ అని, ముఖ్యముగా విద్యార్థులు చెడుకు బానిస కాకుండా వారి రక్షణకు కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కుందారపు మహేందర్, కార్యదర్శి శ్రీగద్దే నరేంద్ర, కోశాధికారి కొమ్ముల జగపతి రెడ్డీ, జిల్లా నాయకులు ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్, గుంటుక చంద్ర ప్రకాష్, పోతని ప్రవీణ్ కుమార్, చాప కిషోర్, కొమ్ముల జీవన్ రెడ్డి, పోలాస రవీందర్, కొండబత్తిని కృష్ణ ప్రసాద్, పడాల నారాయణ గౌడ్, తునికి రాజేష్ పాల్గొన్నారు.

## ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు.



**కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా రాఖీ పౌర్ణమి వేడుక నిర్వహిస్తున్నామని, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పండగలు కేవలం హిందూ సమాజంలోని మాత్రమే కనబడతాయని, వేలాది సంవత్సరాలుగా హిందూ సంస్కృతి నాగరికత విల సిల్లుతుందని, దీనిని ఎంతో మంది చక్రవర్తులు ధ్వంసం చేయడానికి ప్రయత్నించినప్పటికీ, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు చెక్కుచెదరలేదని వారు పేర్కొన్నారు. భారతీయులందరూ సోదరులుగా ఐకమత్యంతో కలిసి ఉండాలని, వసుదైక కుటుంబం అయిన భారతదేశము విశ్వ గురువు స్థానంలో ఉందని, దానిని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరభత్తిని శ్రీనివాస్, నాగభూషణం, కొట్టూరి రాము, అరుణ మెలిక్యుర్, రెడ్డి భూమేశ్వర్, రాజారెడ్డి, రమణ, సుధాకర్, రోషిని తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ కి స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రానికి నూతన సీఐ గా విచ్చేసిన పులి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సీనియర్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ,వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి ,రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, జాగృతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రమ్ గౌడ్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, మదన్మోహన్రావు, కుర్ర సాంబమూర్తి గౌడ్ ,వెంకటేష్ యాదవ్, చదిరం నాగేశ్వర్ ,కోరే రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు,

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

### మండపాల నిర్వాహకులతో పోలీసుల సమావేశం



**సికింద్రాబాద్ ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** రానున్న వినాయక చవితి నవరాత్రోత్సవాల సందర్భంగా చిలకలగూడ పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం సీతాఫల్మండి మల్టీపర్పస్ హాల్లో సమావేశం నిర్వహించారు. గణపతి పండుగను శాంతియుతంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని చిలకలగూడ డివిజన్ ఏసిపి జైపాల్ రెడ్డి సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు పోలీసులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చిలకలగూడ, లాలాగూడ,వారాసిగూడ ఎస్హెచ్ఓ లు అనుదీప్, కరుణాకర్ రెడ్డి, రమేశ్ గౌడ్, ఎస్ఐలు షాహిద్, జ్ఞానేశ్వర్, కరుణాకర్ రెడ్డి, సబిత, ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, చిలకలగూడ డివిజన్ లోని ఆయా ప్రాంతాలకు చెందిన గణేశ్ ఉత్సవాల ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల్లారా !

# వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తరా...?



- మాజీ మంత్రి హరీష్ రావును రాజీనామా చేయమనడం హాస్యాస్పదం.
- అనేక ఆంక్షలతో సగం మందికే రుణమాఫీ చేసి గొప్పలు చెప్పుకోవడం మీకే చెల్లింది
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చరిత్ర మాజీ సీఎం కేసీఆర్‌దే

**భీమదేవరపల్లి ఆగస్టు 17 (ప్రజామంటలు):** రైతులకు మాట ఇచ్చినట్లుగా వంద శాతం రుణమాఫీ అయినట్లు ప్రజలతో అనిపిస్తారా ? అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శనిగరం సదానందం ప్రశ్నించారు. నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎమ్మెల్యేను గ్రామాలకు పంపించి ప్రజలు, రైతులతో వందశాతం రుణమాఫీ జరిగిందని ఆమోదం పొందుతారా ? అని ఆయన అన్నారు. సవాలక్ష ఆంక్షలు పెట్టి రుణమాఫీ చేశామని గొప్ప చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.

### ప్రతి గ్రామంలో సగం మందికి పైగా రుణమాఫీ కాలేదు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా వారికి మద్దతు ధర 500 రూ.ల బోనస్ ఇలా ఎన్నికల సమయంలో ఎన్నో రైతులకు ఆశలు చూపి ఈరోజు ఏదైతే రెండు లక్షల రుణమాఫీ ఉందో ఆ రెండు లక్షల రుణమాఫీలో కూడా సగానికి పైగా రైతులకు చేయకపోవడం దురదృష్టకరం అని అన్నారు.

### దేవుళ్లపై ఒట్టుపెట్టి.....

దేవుళ్ళ సాక్షిగా, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి, సమ్మక్క సారలమ్మ, భద్రాద్రి రాములోరి, ధర్మపురి నరసింహుడి, బాసర సరస్వతి అమ్మవారి, గద్వాల జోగులాంబ అమ్మవారి సాక్షిగా ఇలా దేవతలందరి పైన ఒట్లు పెట్టి ఈరోజు దేవుళ్లను కూడా మోసం చేసి 2 లక్షల రుణమాఫీని ఆగస్టు 15 న, చేస్తామని చెప్పి, ఈరోజు అందరికీ రుణమాఫీ చేయకుండానే హరీష్ రావు రాజీనామా చేయమనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రానున్న రోజుల్లో మీరిచ్చిన 6 గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తుందని అన్నారు.

---

## జిల్లా సెక్టోరియల్ అధికారుల తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం, సందర్శన

**కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల యూసుఫ్ నగర్, మరియు కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు కొక్కుల రాజేశ్, మహేష్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి 3వ శనివారం ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం విధిగా నిర్వహించాలని, నేటి సమావేశం థీమ్ బాధ్యత గల పౌరులను తీర్చిదిద్దడం అంశంపై మాట్లాడుతూ.... విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను భాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. విద్యార్థులలో స్వేచ్ఛ, బాధ్యత,



గౌరవం, దయ విలువలను పెంపొందించడంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం వహించాలని, విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. ఇంటింటా చదువుల పంట యాప్ ను తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇట్టి సమావేశంలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆగస్టు 15న బడిలో స్వాతంత్ర్య వేడుకలు ఎలా జరిగాయో తల్లిదండ్రులకు వివరించారు. ఇంటివద్ద తమ పిల్లల కోసం అభ్యసన స్థలాన్ని ఏర్పరచాలన్నారు. పాఠశాల రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి గంగుల నరేశం, జి. మధుసూదన్ రావు, సి.ఆర్.పి. మంగ, కార్తిక్ లు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులను ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

### ఆర్యసమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్



**సికింద్రాబాద్ ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** బంగ్లాదేశ్ తో పాటు ఇటీవల భారతదేశంలో కూడ హిందువులపై దాడులు సాధారణంగా మారాయని, వీటిని ఆపాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉందని మేడిబావి ఆర్యసమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.రవీందర్ అన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... బంగ్లాదేశ్ లో ఇటీవల చోటు చేసుకున్న దారుణ ఘటనలు హిందువుల ఉనికికి ప్రమాదంగా మారాయన్నారు. మనదేశంలో ఆయా రాష్ట్రాల్లో హిందువులపై జరుగుతున్న దాడులపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిలువరించాలని కోరారు. అవసరమైతే హిందువుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్యసమాజ్ సెక్రటరీ టి. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి డి. జయరాజ్ ఆర్య, అడ్వయిజర్ డి.పృథ్వీరాజ్, ట్రెజరర్ ఈ. యశ్వంత్, జాయింట్ సెక్రటరీ భానుప్రకాశ్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలి

### సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు




**కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పోటీ చేసి గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ నేత చాడవెంకటరెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. శనివారం జగిత్యాల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం కోరుట్ల డివిజన్లో సి.ప్రభాకర్ భవన్లో సుతారిరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ప్రజా పక్షాన నిరంతరం సంక్షేమం కోసం పోరాడి సాధించింది. మోడీ ప్రభుత్వంలో పేదలకు రక్షణ లేదని కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసి కార్పొరేట్ల శక్తులకు అనుకూలంగా మలచిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణం ఆసరా పెన్షన్లు ఇవ్వాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తామన్నారు. ముందుగా పార్టీ స్థలంలో ఎర్రజెండాను సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ఎగురవేశారు. సిపిఐ జాతీయ నాయకులు కలవేని శంకర్, సిపిఐ సీనియర్ నేతలు చెన్న విశ్వనాథం, ఎండి మౌలానా, సుతారి రాములు, కొక్కుల శాంత, ఎన్నం రాధ, ఉస్మాన్, అక్రమ్, రామిల్ల రాంబాబు, గోధుర్ మురళి, భూమ రెడ్డి, వెన్న మహేశ్ దేవదాస్త తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు రక్షణ కల్పిస్తూ వైద్య రంగాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉంది

### కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్

**కోరుట్ల ఆగస్ట్ 17 (ప్రజామంటలు):** వైద్యులు దేవునితో సమానం అంటారు ఇలాంటి వైద్యున్ని కాపాడుతూ వైద్య రంగాన్ని ప్రోత్సహించాలని కోరుట్ల ఐఎంఈ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ రేగొండ పిలుపునిచ్చారు. కోరుట్లపట్టణంలోని ఐఎంఏ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి ర్యాలీగా ఐఎంఏ అసోసియేషన్ నేషనల్ వైడ్, వైద్య సేవలు ఉపసంహరణ 24 గంటలు లేవని స్పష్టం చేశారు. ఎమర్జెన్సీ మినహా పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు సేవలు నిలిపివేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కోల్‌కత్తాలో మహిళా డాక్టర్ ను దారుణంగా హత్య చేసినందుకు నిరసనగా మద్దతు తెలుపుతు కోరుట్ల డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ రేగొండ మాట్లాడుతూ. ఆర్ జి, కె ఏ ఆర్ వైద్య కళాశాలలో విద్యార్థిని దారుణంగా పైశాచికంగా హత్య చేయడం చాలా దారుణం దీన్ని మేము పూర్తిగా ఖండిస్తున్నామని. జరిగిన దుర్ఘటనపై నిరసనగా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కార్గిల్ చౌరస్తా వరకు ర్యాలీ చేసి నిరసనలు చేపట్టారు. కోరుట్ల ఐఎంఏ డాక్టర్లు పట్టణములో ర్యాలీగా వి వాంట్ జస్టిస్, దాడికి పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలతో మద్దతు తెలిపారు. ఈ సంఘటనపై వైద్యులు మాట్లాడుతూ.... ఇలాంటి సంఘటనలు మన దేశంలో జరగడం చాలా దురదృష్టకరం ఒక గవర్నమెంట్ మహిళా వైద్య వృత్తిలో ఉండి డ్యూటీ నిర్వహిస్తున్నప్పుడు ఒక వ్యక్తి వచ్చి దారుణంగా ఈడ్చుకు పోయి హత్య చేయడం చాలా బాధాకరమని తెలిపారు. వైద్యురాలిపై జరిగిన దాడిని నిరసిస్తూ భారతదేశం మొత్తం నిరసన కార్యక్రమలు చేపట్టడం విశేషం. ప్రజలందరికీ సేవ చేయడానికె డాక్టర్లము ఉన్నామని ఇలాంటి దుశ్చర్యలు మళ్ళీ జరగకుండా చూసుకోవాలని కోరుట్ల పట్టణ వైద్యులతో పాటు పాత్రికేయులు యువజన సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియా లెవెల్ లో కూడా మద్దతు తెలపడానికి ర్యాలీగా పట్టణం ప్రధాన వీధుల గుండా ప్లకార్డులతో రైతులకు రక్షణ కల్పించాలని, వైద్యులపై ఇకమీదట దాడులు, హత్యలు జరిగితే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వం వైద్యులపై జరిగే దాడులకు ప్రస్తుతం ఉన్న శిక్షలకు మించి కఠిన సెక్షన్లను అమలులోకి తీసుకురావాలని, లేని పక్షంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అసోసియేషన్ ప్రైవేట్,ప్రభుత్వం డాక్టర్లు,




పాత్రికేయులు, యువజన సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో జరిగిన డాక్టర్స్ ర్యాలీకి మద్దతుగా కోరుట్ల పట్టణ పాత్రికేయులు అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపారు. ఐ.ఎం.ఏ.అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ రేగొండ, డాక్టర్ అనూప్ రావు, డాక్టర్ కటుకం జగదీష్, డాక్టర్ వేముల రవికిరణ్, డాక్టర్ స్వీటి అనూప్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ అనురాధ, మాట్లాడుతూ.... నిరసన ర్యాలీకి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముందస్తు 'రక్షా బంధన్' వేడుకలు



కొడిమ్యాల ఆగస్ట్ 17 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిరుమలాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాఖీ పండుగ విశిష్టతను వివరిస్తూ, దేశ సంస్కృతి, సాంప్రదాయలను ప్రతి ఒక్కరు కాపాడాలని అన్నారు. అనంతరం "నేనూ నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనమిద్దరం ఈ దేశానికి, ధర్మానికి రక్ష" అంటూ రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. జ్యోస్నాదేవి, ఉపాధ్యాయులు ఐలయ్య, నాగ రాజు, లక్ష్మీ నారాయణ, ఆదిరెడ్డి, ఫహీమ్, బాల రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ రాజం, ఉపాధ్యాయులు శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు...!

## జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్



జమ్మికుంట ఆగస్ట్ 17 (ప్రజామంటలు): రెండు లక్షల రుణమాఫీ పిఎసిఎస్ జమ్మికుంట లో 102 మందికి మాత్రమే రుణమాఫీ వచ్చిందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. ఈ సందర్భంగా సంపత్ మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అందులో కొంతమంది రైతులకు ఈనెల 30వ తారీకు వరకు మిగతా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల పైబడిన రుణం తీసుకున్న రైతులు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాగా మిగిలిన డబ్బులను సొసైటీకి చెల్లించి సహకరించాలని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ద్వారా రుణమాఫీ పొందవచ్చని మీయొక్క ఖాతాలో గాని ఆధార్ కార్డులో గాని ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే స్థానిక ఆబది జమ్మికుంట రైతు వేదికలో ఏఈఓ అందుబాటులో ఉంటారు కావున రైతులు ఎవరైనా కానీ రైతుల వద్దకు వెళ్లి తమ యొక్క పొరపాట్లను సరి చేసుకోవాలని సంపత్ రైతులకు సూచన చేశారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

## "నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, మనమందరం దేశానికి రక్ష"



చిగురుమామిడి ఆగస్ట్ 17 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, ఆక్స్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అయ పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో రక్షాబంధన్ కు ఉన్న విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. పురాణాలలో రాఖీ కి ఉన్న ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి, ధర్మానికి రక్ష అనే నినాదంతో రాఖీలను కట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అప్పాల సమ్మయ్య, సి.హెచ్ జయప్రద, స్వాగతిక డిగల్, మైకేల్ కుజుర్, జ్యోతి ప్రవక్కులు, సంగీత కుజూర్. చాందిని, సన అఫ్రిన్, మంజుల, రమ్య, సంధ్య. సమత, సుస్మిత, శైలజ, యువకులు నడిగొట్టు కిరణ్, తల్ల వంశీ, నము సంతోష్, సందవెని శ్రీనివాస్, పోతరవేని వంశీ, శ్రీరాముల లక్ష్మణ్, గట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర భారతంలో "నారి" కి ఇంకా నరకమేనా ?

- పశ్చిమబెంగాల్ ఘటన తీవ్రంగా కలిచివేసింది - డాక్టర్ తిప్పని సుధాకర్
- కలకత్తా ఘటనపై ఫార్మసిస్టుల నిరసన
- స్వచ్ఛందంగా బందు పాటించిన మెడికల్ షాపులు



భీమదేవరపల్లి, ఆగస్టు 17 (ప్రజామంటలు) : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్ కత్తా లోగల ఆర్ జి కార్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మౌమిత దెబనాథ్ (31) పై ఈనెల 8 న, జరిగిన సామూహిక అత్యాచారం, హత్యకాండకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం నాడు ముల్కనూర్ సుధాకర్ మెమోరియల్ హాస్పిటల్లో ఔట్ పేషెంట్ సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పని సుధాకర్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య డాక్టర్లు, సిబ్బందిపై జరుగుతున్న దాడులను ఖండించారు. డాక్టర్ మౌమితపై జరిగిన దాడిలో దోషులను కఠినంగా శిక్షించాలి అన్నారు. అత్యవసర సేవలు మినహా సాధారణ అవుట్ పేషెంట్ సేవలను నిలిపివేసిన ట్లుగా పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, మెడికల్ షాప్ యజమానులు బొజ్జపూరి మురళి, మామిడాల రవీందర్, సుద్దాల జవహార్, కొణతం శ్రీధర్, రాజు, ఉడుత శ్రీనాథ్, తౌటం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాడులు, దాదాగిరి కాదు - అభివృద్ధి, సంక్షేమం ప్రధానం

## కేసీఆర్ పాలనను సీఎం రేవంత్ ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంతసురేష్



రాయికల్ ఆగస్ట్ 17 (ప్రజామంటలు): మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ ఆఫీసు మీద కాంగ్రెస్ కార్యకర్తల దాడినీ ఖండిస్తూ రాయికల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ ఆఫీసు మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఈ దాడికి తెగపడడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకే రక్షణ లేకుంటే, సాధారణ ప్రజల సంగతి ఏంటో అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారా లు జరుగుతున్నా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుం ది. ప్రతిపక్షంపై దాడులు చేస్తూ, అధికార పక్షంకు అండగా నిలవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని అన్నారు. రేవంత్ రెడ్డి కేవలం కాంగ్రెస్ పార్టీకి సీఎం కాదు - తెలంగాణ రాష్ట్రానికి అని గుర్తుంచుకోవాలి. రైతులకు రుణమాఫీ సక్రమంగా చేయలేక దాన్ని దృష్టి మళ్లించడానికి దాడులను మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల కొరకు అనేకసార్లు పదువులను లెక్క చేయకుండా రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి హరీష్ రావు అన్నారు. పోలీసులు ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు రక్షణ ఇచ్చిన విధంగానే ప్రజాస్వామ్య పరిరక్షణ కు తోడ్పాడాలి. కేసీఆర్ పాలనను సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవాలి. గత పదేళ్ల పాలనలో ఎక్కడ ప్రతిపక్షం పై దాడులు జరగలేదు. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండగా కేసీఆర్ పాలన సాగించారు.

### హరీష్ రావు కార్యాలయం పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు స్పందన,పట్టణ అధ్యక్షుడు అనిల్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ ఉదయ శ్రీ,మండల మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్లు కొల్లూరి వేణు,బర్కం మల్లేష్,మండల మైనార్టీ అధ్యక్షుడు ఎం.డి చాంద్ పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీరటి శ్రీను, మండల నాయకులు సురేందర్ నాయక్, రత్నాకర్ రావు, కంటి గంగారాం, సాగర్ రావు, ప్రతాప్ రెడ్డి, రొట్టె శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రెవెన్యూ పెంచాలి



జనగామ ఆగస్ట్ 17 (ప్రజామంటలు): మున్సిపల్ రెవెన్యూ పెంచేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో పురపాలక కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేశ్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పన్నులు వసూలు, ట్రేడ్ లైసెన్స్, ప్రచార హోర్డింగ్స్ అనుమతులు, భవన నిర్మాణ అనుమతులు, రెంటల్ ఛార్జిస్, జరిమానాల పై ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటు ఆదాయం పెంచాలన్నారు. సంవత్సరానికి రెండు సార్లు పన్నుల వసూళ్లు తప్పనిసరిగా క్రమబద్దంగా జరగాలని, పన్నుల వసూళ్ళలో జాప్యం తగదన్నారు. లైసెన్స్ ల జారీ, రెన్యూవల్ కొరకు , పన్నుల వసూళ్ల కొరకు మేళా నిర్వహించాలన్నారు. భవన నిర్మాణాల అనుమతులు నిర్ణీత వ్యవధిలో ఇస్తూ, లేఅవుట్స్ చేయని, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు తొలగింపు చేస్తూ నివేదిక అందించాలన్నారు. మున్సిపాలిటీ లో 5 వార్డు లను ఎంపిక చేసి అన్ని రంగాలలో ప్రగతి సాధించిన వార్డు లకు అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి న ఉత్తమ వార్డు లకు ప్రశంస పత్రాలు అందజేస్తామన్నారు. ఆగస్టు 17వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని నెల రోజుల పాటు పొడిగించడం జరిగిందన్నారు. ప్రతి వార్డు లోను ప్రతి శుక్రవారం ఫ్రై డే... డ్రై డే నిర్వహించాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పనిచేయని కూలర్ లలో నీరు నిలిచి దోమ లార్వా పెరుగుతుందని సంబంధిత పనికి రాని వస్తువులను తొలగించాలన్నారు. పందులు మున్సిపాలిటీకి దూరంగా ఉంచాలని, అదే విధంగా వార్డు ల వారీగా సమావేశాలు నిర్వహించి కుక్కల బారిన పడకుండా జాగ్రత్తలు తెలియజెప్పాలన్నారు. డెంగ్యూ కేసులు ఉన్న చోట ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అదే విధంగా గతంలో డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టి మొక్కలు లేనిచోట నాటుతూ...అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి మున్సిపాలిటీని సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. మురుగు కాలువలు పూడిపోయిన చోట దోమ లార్వా పెరుగుతుందని, మురుగు నీరు పారే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలతో ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకూడదు



జనగామ ఆగస్టు 17 (ప్రజామంటలు): సీజనల్ వ్యాధులతో ప్రజలు ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకూడదని వైద్యులు సకాలంలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.నివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో సీజనల్ వ్యాధులు వైరల్ జ్వరాలు డెంగ్యూ మలేరియా వ్యాధులను నియంత్రించేందుకు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జ్వరాలతో ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోరాదని వైద్యులు సకాలంలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా వసతిగృహాలు పాఠశాలలు సందర్శించాలని ప్రతి విద్యార్థికి రక్తపరీక్షలు నిర్వహించి అందుకు తగినట్లుగా వైద్యాన్ని అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ పై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టిందని, వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. అందుకు తగిన మైక్రో స్లైడ్స్ మందులు, అంబులెన్సు వంటివి ముందే సమకూర్చుకోవాలన్నారు. ప్రాథమిక వైద్య కేంద్రాలలో తప్పనిసరిగా రక్త పరీక్షల శాంపిల్స్ సేకరించాలని తెలియజేశారు. రిజిస్టర్లు నిర్వహించాలని ప్రతి కేసు వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇకపై ఆకస్మిక తనిఖీలు చేపడతామని నిర్లక్ష్యం తగదు అన్నారు. అవసరమైతే అదనంగా బెడ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లకు కూడా అదనంగా బెడ్స్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో కూడా జ్వరాలతో ఏ ఒక్కరూ మృతిచెందరాదన్నారు. వైద్యులు దేవుళ్ళతో సమానమని ఎంతో విలువైన ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయని సంగతి మర్చిపోరాదన్నారు. హాస్పిటల్ వారీగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ సరిత డి ఆర్ డి ఓ వసంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com